ప్రజాశక్తి
శనివారం 27 జనవరి 2024
5
శ్రీకాకుళం



పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్టానికి కృషి

శ్రీకాకుళం అర్బన్ : దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్టానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర ఇన్‌ఛార్జి సుభాష్ ఎక్రా అన్నారు. నగరంలోని ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ అభియాన్ నాయకులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పంచాయతీ, మండల, అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లాస్థాయి నాయకత్వాన్ని పటిష్టం చేసేందుకు సమాయత్తం కావాలన్నారు. రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ ద్వారా జిల్లాలో రెండు రోజుల శిక్షణా శిబిరాన్ని త్వరలో నిర్వహిస్తామన్నారు. సమావేశంలో డిసిసి అధ్యక్షులు పేడాడ పరమేశ్వరరావు, పిసిసి ప్రధాన కార్యదర్శులు సనపల అన్నాజీరావు, పైడి నాగభూషణరావు, అంబటి కృష్ణారావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గోవింద మల్లిబాబు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధి... సంక్షేమం

- సమ ప్రాధాన్యంతో ముందుకు సాగుతున్నాం
- జిల్లాను సస్యశ్యామలం చేసే దిశగా చర్యలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్
- ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన
- అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు
- ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, అర్బన్

అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తూ జిల్లాను ప్రగతిపథంలో నడిపేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పతాకావిష్కరణ చేసి పోలీసు దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతి కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు నీటి వనరుల సద్వినియోగానికి అవసరమైన చర్యలు తీసకుంటున్నామని చెప్పారు. సాగునీటి రంగంతో పాటు ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు.

2023-24 ఆర్థిక సంవత్సరంలో రెండు విడతల్లో 3.22 లక్షల రైతు కుటుంబాలకు రూ.369.722 కోట్ల వైఎస్సార్ రైతు భరోసా-పిఎం కిసాన్ పంపిణీ చేశామని తెలిపారు. ఖరీఫ్‌లో రూ.4.01 కోట్ల విలువైన 34,174 క్వింటాళ్ల విత్తనాలను, రబీలో ఇప్పటివరకు 2.14 కోట్ల విలువైన 5,310 క్వింటాళ్ల విత్తనాలను రాయితీపై అందించామని చెప్పారు. 371 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 79,177 మంది రైతుల నుంచి 3,70,086 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసి రూ.618.38 కోట్లు రైతులకు చెల్లించామని చెప్పారు.



త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

మత్స్యకారులకు ఆర్థిక భరోసా

2023-24లో మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో మర, సంప్రదాయ వడవలకు రూ.15.28 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించిందన్నారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్లు తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డ్స్ మత్స్యకారులకు రుణ సదుపాయం కల్పించడానికి 215 మందికి రూ.1.1 కోట్లు పంపిణీ చేశామని చెప్పారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్, ఎస్‌పి

పరిశ్రమల స్థాపనతో ఉపాధి

జిల్లాలో 2023-24లో రూ.289.49 కోట్లతో 3,239 ఎంఎస్ఎంఇలను ఏర్పాటు చేసి 11,847 మందికి ఉపాధి కల్పించామని తెలిపారు. సంతబొమ్మాళి మండలం మూలపేట వద్ద పోర్టు నిర్మాణం ప్రారంభించామన్నారు. ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం వద్ద సముద్ర తీరంలో రూ.365.81 కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనుల ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్ పథకం కింద 2023-24లో 866 మందికి శిక్షణ ఇవ్వగా, 622 మందికి ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. తొమ్మిది జాబ్‌మేళాల ద్వారా 1155 మందికి డైరెక్ట్ ప్లేస్‌మెంట్స్ ఇచ్చామన్నారు.



ప్రసంగిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రభుత్వ వైద్య రంగం బలోపేతానికి చర్యలు

ఫ్యామిలీ ఫిజీషియన్ కింద ప్రతి ఆరోగ్య కేంద్రానికి ఇద్దరేసి వైద్యాధికారుల చొప్పున కొత్తగా 72 మంది వైద్యాధికారులను జిల్లాలో నియమించామన్నారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో వైద్య కళాశాలను అప్‌గ్రేడ్ చేసేందుకు, ఆస్పత్రి ఆధునీకరణ పనులకు, 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాకుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.233.75 మంజూరు చేసిందని, ప్రస్తుతం పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. అమ్మఒడి పథకం కింద 1,91,689 మంది తల్లులకు నగదు పంపిణీ చేశామన్నారు. పాఠశాల విద్యను మరింత బలోపేతం చేయడానికి జిల్లాలో 64 ప్రభుత్వ పాఠశాలలను సిబిఎస్ఇ పాఠశాలలుగా మార్చి బోధనా ప్రక్రియను కొనసాగిస్తున్నామని చెప్పారు. పలు సంక్షేమ పథకాల ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తున్నట్లు తెలిపారు.



జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు

జగనన్న కాలనీల కింద జిల్లాలో 75,840 గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందని, ఇప్పటివరకు 33,422 ఇళ్లు పూర్తయ్యాయని చెప్పారు. రాష్ట్రస్థాయిలో జిల్లా మూడో స్థానంలో నిలించిందన్నారు. శాశ్వత మౌలిక సదుపాయాల కల్పనకు డిపిఆర్‌ను ప్రభుత్వానికి పంపించామన్నారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ నూతన భవన నిర్మాణాన్ని ఈ ఏడాది మార్చి నాటికి పూర్తి చేసేందుకు పనులు శరవేగంగా చేపడుతున్నట్లు తెలిపారు.

'ఉపాధి'లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం

ఉపాధి హామీ ద్వారా 2023-24లో 3.30 లక్షల కుటుంబాలకు 172.14 లక్షల పని దినాలు కల్పించి రాష్ట్రస్థాయిలో శ్రీకాకుళం జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. వంద రోజుల పని కల్పనలో రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో ఉందన్నారు. మిషన్ వాత్సల్య స్పాన్సర్‌షిప్ ప్రోగ్రాం ద్వారా 651 మంది అనాథలు, వ్యాధిగ్రస్తులైన పిల్లలకు రూ.2.86 కోట్లను బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్లు తెలిపారు.

జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ నీళ్లు

ఉద్దానం తాగునీటి పథకం కింద ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో 807 గ్రామాలకు రూ.700 కోట్లతో చేపట్టిన తాగునీటి పథకం ఇప్పటికే ప్రారంభమైందన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా ఇప్పటివరకు 2,15,034 గృహాలకు తాగునీరు కల్పించామన్నారు. జగనన్న హౌసింగ్ కాలనీల్లో తాత్కాలికంగా 791 పనులకు రూ.3804.35 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, ఇప్పటివరకు 555 పనులు పూర్తయ్యాయన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో వచ్చిన 980 పనులకు రూ.28.98 కోట్లు మంజూరయ్యాని, వాటిలో 360 పూర్తి చేసి మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.

254 మందికి ప్రశంసాపత్రాలు

అత్యుత్త సేవలందించిన ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలకు చెందిన 254 మందికి ప్రశాంసాపత్రాలను అందజేశారు. వీరిలో 85 ప్రభుత్వ శాఖలకు సంబంధించి 246 మందికి ఇచ్చారు. వీరితో పాటు ఏడు స్వచ్ఛంద సంస్థల నుంచి ఎనిమిది మందికి ప్రశాంసాపత్రాలు అందించారు.

ఆకట్టుకున్న శకటాలు

పౌరసరఫరాలు, గృహనిర్మాణ, సమీకత గిరిజనాభివద్ధి సంస్థ, వైద్యారోగ్య, 104, 108, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి సంస్థ, విద్య, జలవనరులు, జలజీవన్ మిషన్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, విపత్తులు అగ్నిమాపక తదితర శాఖలు ఆయా విభాగాల ప్రగతిని తెలియజేస్తూ శకటాల ప్రదర్శన అందరినీ ఆకర్షించాయి. శకటాల ప్రదర్శనలో ఐసిడిఎస్ శకటానికి మొదటి స్థానం, డిఆర్‌డిఎ శకటానికి ద్వితీయ స్థానం, డ్వామా శకటం తతీయ స్థానం కైవసం చేసుకున్నాయి.



ప్రథమ బహుమతి పొందిన ఐసిడిఎస్ శకటం

స్టాల్స్ సందర్శన

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పలు ప్రభుత్వ శాఖలు ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై స్టాల్స్‌ను ప్రదర్శించాయి. రవాణా, మత్స్య, వ్యవసాయ, పశుసంవర్ధక, విద్య, ఐసిడిఎస్, విపత్తు స్పందన, అగ్నిమాపక, నీటిపారుదల, ఉద్యాన శాఖ, గిరిజన సహకార సంస్థ, సీతంపేట సేంద్రియ అటవీ వ్యవసాయ ఉత్పత్తులు, డిఆర్‌డిఎ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను తిలకించారు. అనంతరం పలు ప్రభుత్వ శాఖలు మంజూరు చేసిన రుణాలు, ఆర్థికసాయాన్ని లబ్ధిదారులకు అందించారు. వేడుకల్లో ఎస్‌పి జి.ఆర్ రాధిక, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, సీతంపేట ఐటిడిఎ పిఒ కల్పనా కుమారి, సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఎస్ఇబి ఎఎస్‌పి ఎన్.వి మణికంఠ, డిఆర్‌డిఒ ఎం.గణపతిరావు, ఆర్‌డిఒ సిహెచ్.రంగయ్య, కలెక్టర్ సతీమణి సాయాలి లాఠకర్, పలు శాఖల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య సమరయోధులకు సత్కారం

కోటబొమ్మాళి మండలం తిలారుకు స్వాతంత్ర్య సమరయోధులు మంత్రి అప్పలరామయ్య భార్య అప్పలనరసమ్మకు దుశ్శాలువతో సత్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. దేశభక్తిని మేళవిస్తూ సాగిన నృత్యాలు ఉత్తేజం నింపాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థుల్లో శ్రీకాకుళం న్యూ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు మొదటి బహుమతి, గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్‌మెట్రిక్ హాస్టల్ విద్యార్థుల నృత్య ప్రదర్శనకు ద్వితీయ బహుమతి, పోలాకి కెజిబివి విద్యార్థులకు తృతీయ బహుమతి లభించింది. విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందించారు.



ప్రథమ బహుమతి పొందిన న్యూ సెంట్రల్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శన

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అత్యుత్తమ సేవలు అందించిన పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు 254 మందికి కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ప్రశంసా పత్రాలను అందజేశారు.



వెంకట్ ఉజ్వల్, ఐ.ధర్మారావు, సత్య ప్రభాకర్, విజయ్ కుమార్, రాజారెడ్డి, శ్రీకాంత్, రామ్మూర్తి, వాసుదేవరావు



కమిషనర్ ఓబులేసుకు ప్రశంసాపత్రం అందజేస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్



రామ్మూర్తి, విజయ్ కుమార్, శారదా దేవి, బలగ గోపాల్, డి.అమర్నాథ్, భాగ్యలక్ష్మి, ప్రమీలా కుమారి, పద్మావతి, మధుబాబు, క్రాంతి కుమార్

మురళీకృష్ణ, దామోదరరావు, రామినాయుడు, బి.కృష్ణారావు, దుర్గారావు, భానుమూర్తి, కె.ఉమామహేష్, ముసలినాయుడు, రాజులునాయుడ, అశోక్

రామ్మోహన్, రామ్మోహనరావు, అచ్యుతరావు, రాంబాబు, మధులత, కె.వి రమణ, కె.ఉమ, మురళీకృష్ణ, కుసుమ, మల్లేశ్వరరావు

శ్రావణి, శ్రీవల్లి, నిత్యానందం, కె.నిశ్చల, ఫణికుమార్, డి.సుందరరావు, శ్యామలరావు, కె.శ్రీను, సంతోష్‌కుమార్, రామచంద్రరావు

లక్ష్మీనారాయణ, మాధవీలత, ధనం, అనిల్ కుమార్, అరుణ కుమారి, కృష్ణవేణి, శ్రీనివాసరావు, కామేశ్వరరావు, గోవిందరావు, సతీష్

సాయిగీత, శశికిరణ్, కృష్ణంరాజు, కోటేశ్వర ప్రసాద్, ఐ.వి రమణ, మల్లేశ్వరరావు, వంశీధరరెడ్డి, సింహాద్రి రాజు, హేమసుందర్, సునీత

నారాయణ స్వామి, లయన్స్ క్లబ్, రెడ్‌క్రాస్, అనిల్ కుమార్, పి.శ్రీదేవి, విష్ణుమూర్తి, బయ్యన్నాయుడు, రత్నం, ఉమామహేశ్వరరావు, ఎన్.సుధ

రైతాంగంపై కేంద్రం కపటప్రేమ

- బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు
- సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ ఐక్యవేదిక నాయకులు
- శ్రీకాకుళం, పలాసలో బైక్, ట్రాక్టర్ మార్చ్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్, పలాస

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగంపై కపట ప్రేమ కనబరుస్తోందని సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ ఐక్య వేదిక నాయకులు విమర్శించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఐక్య వేదిక ఆధ్వర్యాన శుక్రవారం శ్రీకాకుళం నగరంలోని ఏడు రోడ్ల కూడలి నుంచి రామలక్ష్మణ కూడలి వరకు బైక్ ర్యాలీ, పలాసలో కాశీబుగ్గ పెట్రోల్ బంకు నుంచి పలాస ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు ట్రాక్టర్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతులకు నష్టదాయకమైన నల్ల చట్టాలను తీసుకొచ్చిందని, వీటిని వ్యతిరేకిస్తూ రైతులు దేశ రాజధానిలో సుదీర్ఘ కాలం పాటు పోరాటాలు చేస్తే వాటిని నిలుపుదల చేసిందని గుర్తుచేశారు. ఆ సందర్భంలో రైతుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పినా ఇంతవరకూ ఆ ఊసెత్తడం లేదని విమర్శించారు. మోడీ పాలనలో అదానీ, అంబానీలు ప్రపంచ కుబేరుల జాబితాలో చేరగా, పేద రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికులు అప్పులపాలై ఈ పదేళ్లలో 1.50 లక్షల మంది బలవన్మరణానికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి రెండోసారి అధికారంలోకొచ్చాక 26శాతం ఆత్మహత్యలు పెరిగాయని తెలిపారు. రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ కమిషన్ సూచనల ప్రకారం మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కేరళ తరహాలో రైతులకు ప్రయోజనం కల్పించడానికి రుణ విమోచన చట్టం తేవాలని, విద్యుత్ బిల్లు వెనక్కి తీసుకోవాలన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో ఎపి రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.చంద్రరావు, కె.మోహనరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిర్ల ప్రసాదరావు, గంగరాపు సింహాచలం, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, కె.నాగమణి, జీడి రైతుల సంఘం జిల్లా కన్వీనర్ టి.అజయ్ కుమార్, రైతు కూలీ సంఘం నాయకులు వి.మాధవరావు, చాపర వేణుగోపాల్, ఎం.రామారావు, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు వి.రమణ తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం అర్బన్ : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

జగన్ ఓటమి ఖాయం

ఎంపీ రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి - సోంపేట

ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో ప్రజలను ముప్పతిప్పలు పెట్టారని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో జగన్ ఓటమి ఖాయమన్నారు. మండలంలోని బాతుపురం, గొల్లవూరులో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమాల్లో ఉత్తరాల బ్రహ్మానందం, ఉత్తరాల కృష్ణారావుతో పాటు ఆ గ్రామాలకు చెందిన సుమారు 300 మంది టిడిపిలో చేరారు. వారికి ఎమ్మెల్యే బెందాళం అశోక్‌తో కలిసి ఎంపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నుంచి టిడిపిలోకి భారీగా చేరుతున్న నాయకులు, కార్యకర్తలను చూస్తేనే వచ్చే ఎన్నికల్లో జగన్ ఓటమి ఖాయమైందని అర్థమవుతుందన్నారు. జగన్ ఎన్ని మాయ మాటలు చెప్పినా ప్రజలు మరోసారి అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా లేరని చెప్పారు. చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నమ్ముతున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష, నాయకులు జి.కె నాయుడు, ఎస్.చంద్రమోహన్, మద్దిల నాగేశ్వరరావు, సాహుకారి దివాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ

ఘనంగా గణతంత్ర వేడుకలు


శ్రీకాకుళం అర్బన్ : పతాకావిష్కరణ తర్వాత సెల్యూట్ చేస్తున్న జెసి


కవిటి : జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే అశోక్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రిపబ్లిక్ డే వేడుకలు వాడవాడలా ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని ఎగుర వేసి దేశభక్తిని చాటుకున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జెండాను జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఆయనతో పాటు అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు, ఉప కలెక్టర్ పద్మావతి, ఆయా విభాగాల పర్యవేక్షకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా న్యాయస్థానంలో జునైద్ అహమ్మద్ మౌలానా, ఎస్‌పి కార్యాలయంలో ఎస్‌పి రాధిక పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పిలు విఠలేశ్వర్, తిప్పే స్వామిలు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో సిఇఒ ఆర్.వెంకటరామన్ జెండాను ఎగుర వేశారు. ఆయనతో పాటు జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ హాజరయ్యారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల ఉన్నతాధికారులు జాతీయ జెండాను ఎగుర వేశారు.

జిల్లా వైసిపి కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ జెండాను ఆవిష్కరించారు. జిల్లా టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవితో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పేడాడ పరమేశ్వరరావు పతాకాన్ని ఆవిష్కరించారు. డిపిఆర్‌ఒ కార్యాలయంలో డిఐపిఆర్‌ఒ కె.చెన్నకేశవరావు పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో డిపిఆర్‌ఒ కె.బాలమాన్ సింగ్, డివిజనల్ పిఆర్‌ఒ ఎన్.రాజు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రిన్సిపాల్ సురేఖ, మహిళా కళాశాలలో ప్రిన్సిపాల్ సూర్యచంద్రరావు, జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సంస్థ కార్యదర్శి బి.కుమార్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయంలో డిసిసిబి ముఖ్య కార్య నిర్వహణ అధికారి డి.వరప్రసాద్ జెండాను ఎగురవేశారు.

ఎచ్చెర్ల: గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో డైరెక్టర్ ప్రొ. కెవిజిడి బాలాజీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఓఎస్‌డి సుధాకర్ బాబు, పరిపాలన అధికారి ముని రామకృష్ణ, డీన్ మోహనకృష్ణ చౌదరి, ఎఫ్‌ఒ ఆసిరినాయుడు, వెల్ఫేర్ డీన్ రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

బూర్జ: మండలంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిపి కర్నేన దీప ఎంపిడిఒ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ రమణారావు, అలాగే పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయం వద్ద, సచివాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని జెడ్‌పిటిసి రామారావు, సర్పంచ్ అనురాధ చేపట్టారు.

పలాస: పలాస ఆర్‌డిఒ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్‌డిఒ భరత్ నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధికారులకు అవార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఒ పి బాల, పైల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎల్.మధుసూదనరావు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఎన్.రమేష్ నాయుడు, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు పాల్గొన్నారు. మదర్ థెరీసా పాఠశాలలో పాఠశాల చైర్మన్ వజ్జ బాబూరావు, గౌతమ్ స్కూల్‌లో కరస్పాండెంట్ దుర్గా ప్రసాద్ పాత్రో ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు 75 ఆకారంలో కూర్చున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ చిన్నం నాయుడు, సివిల్ జడ్జి కోర్టులో ఇన్‌ఛార్జి జడ్జి బిఎంఆర్ ప్రసన్న లత, కాశీబుగ్గ డిఎస్‌పి కార్యాలయంలో డిఎస్‌పి నాగేశ్వర్ రెడ్డి, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బాడ వెంకట మోహన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

కొత్తూరు: స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఎం.పావని జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసీ వరప్రసాద్, ఎంపిపిఎస్ సావిత్రి, ఇఒపిఆర్‌డి కృష్ణారావు పాల్గొన్నారు.

రణస్థలం: ఘనతంత్ర వేడుకలు సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సనపల కిరణ్ కుమార్, సర్కిల్ కార్యాలయం వద్ద సిఐ జి.రామచంద్రరావు, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఆర్.వి.రమణమూర్తి, పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో జెండాను ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు.

మెళియాపుట్టి: మండలంలో పలుచోట్ల గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. తహశీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పి.సరోజిని, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ చంద్రకుమారి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ టి.రాజేష్ పథకాన్ని ఆవిష్కరించారు. అలాగే పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాల వద్ద ఆయా ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

ఆమదాలవలస పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయమూర్తి ఎస్. మణి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కణితి విజయలక్ష్మి భాయ్ పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎం. రవి సుధాకర్, జనసేన పార్టీ కార్యాలయం వద్ద జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహనరావు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఎస్.వాసుదేవరావు జెండా ఎగరవేశారు.

లావేరు: స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ సాధు దిలీప్ చక్రవర్తి, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ కుప్పిలి సురేష్ కుమార్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ కోటేశ్వరరావు జెండాను ఎగురవేశారు. మురపాకలోని కస్తూరిబా గాంధీ బాలికలు పాఠశాల వద్ద ప్రత్యేకధికారిణి సుధారాణి జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపిపి లుట్ట అమ్మాజమ్మ, జెడ్‌పిటిసి ఎం. సీతంనాయుడు, జెసిఎస్ ఇన్‌ఛార్జి శ్రీనువాసురావు, మాజీ ఎంపిపి రాజీనాయుడు పాల్గొన్నారు.

పోలాకి: మబగాము ప్రభుత్వ పాఠశాల, విశ్రాంత సైనిక ఉద్యోగులు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేపట్టారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ధర్మాన కష్ణదాస్, టిడిపి మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో డిటి శ్రీనివాసరావు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఉషశ్రీ, వెలుగు కార్యాలయంలో ఎపిఎం జి.రాజారావు, ఎపి మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ పైడ ప్రవీణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి ముద్దాడ బైరాగి నాయిడు జెండా ఆవిష్కరణ చేసారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కణితి కృష్ణారావు, ఆర్.త్రినాథరావు, సర్పంచ్ మజ్జి రమణమ్మ, లక్ష్మి నారాయణ, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

కవిటి: మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రగడపుట్టుగా ఎంపిపి పాఠశాల వద్ద వేడుకల్లో ఎమ్మెల్యే అశోక్ పాల్గొన్నారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపిపి కడియాల పద్మ, ప్రకాష్, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల వద్ద ప్రధాన ప్రధానోపాధ్యాయులు జెండా వందనం చేశారు.

నందిగాం: మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద వేడుకలు నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ వైవి పద్మావతి, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ రాజారావు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ మహమ్మద్ అమిర్ అలీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు వై.హరిబాబు పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

పొందూరు: మండలంలో పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. స్థానిక జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో న్యాయమూర్తి జస్టిస్ బి.జ్యోత్స్న జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వి.వి.ప్రసాద్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ సీపాన హరిహరరావు జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపిపి కిల్లి ఉషారాణి, జెడ్‌పిటిసి లోలుగు కాంతారావు పాల్గొన్నారు. లోలుగు కెజిబివిలో ప్రిన్సిపాల్ ఆర్.సౌమ్య, శ్రీవేద పాఠశాలలో డైరెక్టర్ బోడ బాబూరావు, సిస్టమ్ కళాశాలలో కరస్పాండెంట్ మొదలవలస మోహనరావు, కింతలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జె.సునీత, ప్రాంతీయ పశువైద్యశాలలో పశువైద్యాధికారి డా.పి.యస్.జి.బాలకృష్ణ జెండా ఎగురవేశారు.

టెక్కలి రూరల్ : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ చింతా లక్ష్మీబాయి, పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి మల్లేశ్వరరావు, అదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో డైరెక్టర్ ప్రొఫెసర్ వివి. నాగేశ్వరరావు, ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం నాగభూషణరావు, మదర్‌థెరిసా విద్యాసంస్థలో అధినేత నారాయణరావు, విశ్వజ్యోతి డిగ్రీ కళాశాలలో పి.స్టాలిన్, డిఎస్‌పి కార్యాలయం దగ్గర డిఎస్‌పి బాలచంద్రారెడ్డి, సర్కిల్ కార్యాలయంలో సిఐ సూర్యచంద్ర మౌళి, డిఎల్‌పిఒ కార్యాలయం వద్ద డిఎల్‌పిఒ ఐవి రమణ, పశుసంవర్ధ శాఖ కార్యాలయం వద్ద డాక్టర్ జయరాజ్, ఫెన్షనర్ల సంఘం అధ్యక్షుడు రోణంకి రామచంద్రరావు జెండా ఎగురవేశారు. కార్యక్రమాల్లో ఎంపిపి సరోజనమ్మ, సర్పంచ్ గొండెలి సుజాత, ఎంపిటిసిలు కూన పార్వతి, పీత హేమలత, వాకాడ శ్రీధర్ రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

జి. సిగడాం : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిటి ఎన్.నిర్మల, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ కె.నిశ్చల, పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్ఐ రామకృష్ణ, మోడల్ స్కూల్‌లో, కెజిబివిలో, సంతవురిటి, బాతువ, దేవరవలస, సిగడాం హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు జెండా ఎగురవేశారు. మండలంలో అద్దానంపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు విన్యాసాలు చేస్తూ అందరిని అలరించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి మీసాల వెంకటరమణ, జెడ్‌పిటిసి కాయల రమణ, ఎంఇఒ అరసాడ రవి, విఆర్‌ఒ, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: స్థానిక యు కాంప్లెక్స్ వద్ద మాజీ సైనికుల సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద మాజీ ఆర్మీ అధికారి రామకృష్ణ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, ఎల్.ఆర్.రెడ్డి, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ గురు ప్రసాద్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఈశ్వరరావు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ గోవిందరావు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమేష్, రవాణాశాఖ కార్యాలయం వద్ద రవాణాశాఖ అధికారి రంగారావు జెండా ఆవిష్కరించారు. స్వర్ణభారతి విద్యా సంస్థలో చైర్మన్ చాట్లా తులసీ దాస్ రెడ్డి, శాంతినికేతన్ విద్యా సంస్థలో చైర్మన్ దక్కత కృష్ణమూర్తి రెడ్డి, భారతి విద్యా సంస్థలో జోహార్ ఖాన్, జనసేన కార్యాలయంలో ఇన్‌ఛార్జి దాసరి రాజు, విజె ఫంక్షన్ హాల్ వద్ద బిజెపి జిల్లా కార్యదర్శి వల్లంపాటి ప్రసాద్, ఒరియా స్కూల్‌లో వైస్ చైర్మన్ లాభాల స్వర్ణమణి జెండా ఎగురవేశారు.

సంత బొమ్మాళి: ఉమిలాడ సచివాలయం వద్ద పిఎసిఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, కార్యదర్శి కె.గోవింద్, జగన్నాథపురంలో సర్పంచ్ జోగి రాములమ్మ, నరసాపురంలో సర్పంచ్ దుక్క భూషణ రెడ్డి, కార్యదర్శి ఎస్. మల్లేశ్వరరావు, గోవింద పురంలో సర్పంచ్ రెయ్య రామి రెడ్డి, కార్యదర్శి ఎస్.డిల్లేశ్వరరావు, బోరు భద్రలో సర్పంచ్ బుస్కల లక్ష్మీకాంతం, బోరుభద్ర పిహెచ్‌సి వద్ద మెడికల్ ఆఫీసర్ పీస అవని, కాపు గోదయ్యవలసలో సర్పంచ్ అంగ లక్ష్మి జనార్ధన్, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ జె.చలమయ్య, సంతబొమ్మాళిలో సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి, కార్యదర్శి కె.రాధారాణి జెండా ఆవిష్కరణ చేశారు. మలగాం సచివాలయం వద్ద అధికారులు జెండా ఎగుర వేయకపోవడంతో పలు విమర్శలకు తావిస్తుంది.

వజ్రపుకొత్తూరు: మండలంలో తహశీల్దార్, పోలీస్‌స్టేషన్, ఎంపిడిఒ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. అక్కుపల్లి బిసి గురుకుల పాఠశాల, గోవిందపురం ప్రాథమిక పాఠశాలల్లో జెండా ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రతినిధి పాలిన శ్రీనివాసరావు, తహశీల్దార్ అప్పలస్వామి, ఎంపిడిఒ ఈశ్వరమ్మ, ఎస్ఐ మధుసూదనరావు, ప్రిన్సిపాల్ పాపారావు పాల్గొన్నారు.


పలాస : జెండా వందనం చేస్తున్న ఆర్‌డిఒ భరత్ నాయక్


సంతబొమ్మాళి : సెల్యూట్ చేస్తున్న జగ్గన్నాయకులు


టెక్కలి : దేశ నాయకుల వేషధారణలో ఓక్లాండ్ విద్యార్థులు

టెక్కలి: టెక్కలి సబ్‌కలక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్, పిఎసిఎస్ కార్యాలయంలో మేనేజర్ దాస్, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఎంవిఐ డి.సంజీవిరావు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జడ్జి జె.శ్రీనివాసరావు, టిడిపి కార్యాలయంలో మండల అధ్యక్షులు బగాది శేషగిరి, జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి కణితి కిరణ్‌కుమార్, డిసిసి కార్యాలయంలో అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో అధ్యక్షులు రోణంకి రామచంద్రరావు, ఎంఇఒ కార్యాలయంలో ఎంఇఒ దల్లి తులసీరావురెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ డాక్టర్ గోవిందమ్మ పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణంలో ఓక్లాండ్ ఆంతర్జాతీయ పాఠశాల్లో విద్యార్థులు ప్రదర్శించిన వేషధారణలు పలువురుని ఆకట్టు కున్నాయి. రవీంద్రభారతి పాఠశాలలో వైద్యులు శ్రీనుబాబు పతాకాన్ని ఆవిష్కరించారు. బిఎస్‌జెఆర్ కళాశాల వద్ద కరస్పాడెంట్ మురళీధర్, జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ కోత శ్రీనివాసరావు, ఆదర్శ పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ సింహచలం, అమ్మఒడి పాఠశాల వద్ద కరస్పాడెంట్ బరాటం శ్రీనివాసరావు, విశ్వజ్యోతి జూనియర్ కళాశాల వద్ద డైరెక్టర్ రవీంద్రకుమార్, ప్రణవి కళాశాల ఆవరణలో కరస్పాడెంట్ పేడాడ చంద్రశేఖర్ ఆజాద్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

కోటబొమ్మాళి: స్థానిక ఎంపిడిఒ కార్యాలయ అవరణలో ఇఒపిఆర్‌డి ఎస్.రామారావు, జూనియర్ సివిల్ కోర్టులో జూనియర్ సివిల్‌జడ్జి బిఎంఆర్ ప్రసన్నలత, టిడిపి కార్యాల యంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, ఎఎంసి కార్యాలయంలో ఎఎంసి చైర్మన్ సుగ్గు పుణ్యావతి జాతీయ జెండాను అవిష్కరించారు. పోలీస్‌స్టేషన్ అవరణలో ఎస్ఐ షేక్ మమ్మద్‌అలీ, చీపుర్లపాడు సచివాలయంలో సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు అప్పలస్వామి జెండాను అవిష్కరించారు. మండలంలో అన్ని గ్రామ పంచాయతీల వద్ద, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద ఆయా యజమానులు జాతీయ జెండాను అవిష్కరించారు.


రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కిరణ్ కుమార్

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి- లావేరు

గ్రామాలు అన్నిరంగాల్లో అభివృద్ధే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం, సిఎం జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలో వెంకటాపురం నుంచి అదపాక గ్రామానికి వెళ్లే రహదారికి రూ.3 కోట్ల 12 లక్షలతో రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాల అభివృద్ధి జరుగుతుందన్నారు. సచివాలయ వ్యవస్థ దేశంలోనే రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి లుట్ట అమ్మాజమ్మ, మండల ప్రత్యేక ఆహ్వానితులు రొక్కం బాలకృష్ణ, జెడ్‌పిటిసి ఎం.సీతంనాయుడు, ఎంపిడిఒ కె.సురేష్ కుమార్, పిఆర్ డిఇ ధర్మారావు, జెఒ హేమలత, పిఎసిఎస్ అధ్యక్షుడు బురాడా చిన్నారావు పాల్గొన్నారు.


రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కిరణ్ కుమార్

తారు రోడ్డుకు శంకుస్థాపన

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి- జి. సిగడాం

'దమ్ముమడులు తలపిస్తున్న రోడ్లు' అనే కథనం ప్రజాశక్తిలో ప్రచురితం కావడంతో మండలం పెంట గ్రామంలో పిఆర్‌ఆర్ హైఇంపాక్ట్ రోడ్డు నిధులు రూ.కోటి 30 లక్షల వ్యయంతో పొగిరి జంక్షన్ నుంచి పెంట గ్రామానికి వెళ్లే రహదారి తారురోడ్డు పనులకు ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ శుక్రవారం కొబ్బరికాయి కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి మీసాల వెంకటరమణ, జెడ్‌పిటిసి కాయల రమణ, పిఐయుడిఇ ధర్మారావు, జెఇలు పోలినాయుడు, హేమలత, పెంట పంచాయతీ సర్పంచ్ పున్నాన సోనియా, పున్నాన అక్కలనాయుడు, ఎంపిటిసి మక్కా శ్రీలత పాల్గొన్నారు.

మా బిడ్డలు భవిష్యత్ కోల్పోతున్నారు

ప్రజాశక్తి- కవిటి

తమకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయకపోవడంతో తమ బిడ్డలు భవిష్యత్ కోల్పోతున్నారని బెంతు ఒరియాలు ఆవేదన వ్యక్తం చేశారు. తమజాతి గుర్తింపు, తమ భవిష్యత్ భరోసా కోసం బెంతు ఒరియాలు కవిటిలో చేస్తున్న రిలే నిరాహారదీక్షలు 30వ రోజుకి చేరుకున్నాయి. అందులో భాగంగా శుక్రవారం దీక్షలో దలాయిపుట్టుగ గ్రామానికి చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమజాతికి గుర్తింపు లభించే వరకూ, తమ బిడ్డల భవిష్యత్‌కు భరోసా దక్కేవరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అలాగే రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ బర్ల నాగభూషణం దీక్షలో పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మొగిలిపురి సీతాలు, సంతోష్ బెహరా, రుపోచంద్ర దొళై, మార్కెండ్ సాహు, మనోహర్ దొళై, ఖేత్రో దొళై, బృందావన్ సాహు, ప్రేమ్ సాహు పాల్గొన్నారు.


సంఘీభావం ప్రకటిస్తున్న నాగభూషణం

ప్రతిభను వెలికితీసేందుకే 'ఆడుదాం ఆంధ్ర'

ప్రజాశక్తి- పలాస

గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. కాశీబుగ్గ ప్రభుత్వ హైస్కూల్‌లో నియోజకవర్గం పరిధిలో ఆడుదాం ఆంధ్రా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన క్రీడాకారులకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించి, ప్రోత్సహించాలన్న సదుద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం వినూత్నంగా క్రీడాపోటీలు నిర్వహిస్తుందన్నారు. క్రీడలు మానసిక దృఢత్వానికి, ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను స్ఫూర్తిగా తీసుకొని స్నేహభావంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్, ఎంపిడిఒ ఎన్.రమేష్ నాయుడు, వైఎస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

విజేతలు వీరే...

కబడ్డీ పురుషుల విభాగంలో మొదటి స్థానంలో బొడ్డపాడు, రెండో స్థానంలో పెద్దబొడ్డపాడు, మూడవ స్థానంలో బెల్లుపటియా నిలవగా స్త్రీల విభాగంలో మొదటి స్థానంలో పల్లి సారధి, రెండవ స్థానంలో బొడ్డపాడు, మూడవ స్థానంలో అంబుగాం టీంలు గెలుపొందాయి. ఖోఖో పురుషుల విభాగంలో మొదటి స్థానంలో పురుషోత్తపురం, రెండవ స్థానంలో కొండలోగం, మూడవ స్థానంలో అక్కుపల్లి నిలవగా ఖోఖో మహిళల విభాగంలో మొదటి స్థానంలో పద్మనాభపురం, రెండవ స్థానంలో బెల్లుపటియా, మూడవ స్థానంలో నువ్వలరేవు టీంలు గెలుపొందాయి. క్రికెట్ పురుషుల విభాగంలో మొదటి స్థానంలో గోవింద పురం, రెండవ స్థానంలో హరిపురం, మూడవ స్థానంలో చినబాడం టీంలు నిలవగా క్రికెట్ మహిళల విభాగంలో మొదటి స్థానంలో బొడ్డపాడు, రెండవ స్థానంలో బాలిగాం టీంలు గెలుపొందాయి. వాలీబాల్ పురుషుల విభాగంలో మొదటి స్థానంలో కొండలోగం, రెండవ స్థానంలో సూదికొండ, మూడవ స్థానంలో బాతుపురం నిలవగా వాలీబాల్ మహిళల విభాగంలో మొదటి స్థానంలో కొత్తపేట, రెండవ స్థానంలో సూదికొండ టీంలు గెలుపొందాయి. బ్యాడ్మింటెన్ పురుషుల విభాగంలో మొదటి స్థానంలో పి.ఎం.పురం, రెండవ స్థానంలో పురుషోత్తపురం, మూడవ స్థానంలో కొండలోగాం నిలవగా బ్యాడ్మింటన్ మహిళల విభాగంలో మొదటి స్థానంలో పద్మనాభపురం, రెండవ స్థానంలో దున్నవూరు, మూడవ స్థానంలో బాతుపురం టీంలు గెలుపొందాయి.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న మంత్రి అప్పలరాజు

క్రీడా కోర్టుల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి- నరసన్నపేట

పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఎంశ్రీ పథకంలో భాగంగా క్రీడా ప్రాంగణంలో ఏడు క్రీడా కోర్టులు నిర్మాణానికి రాష్ట్ర బిసిసెల్ జోనల్ ఇన్‌ఛార్జి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపిపి ఆరంగి మురళీధర్, జెడ్‌పిటిసి చింతు రామారావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ బురెల్ల శంకర్, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, ఎంపిటిసి నేతింటి రాజేశ్వరరావు, మండల విప్ వైస్ వైశ్యరాజు కేశవరాజు, వార్డు మెంబరు బంకుపల్లి లోకనాథం శర్మ, మానెం శివ పాల్గొన్నారు.


ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న చిన్నారి నికిత సాయి

ఓపెన్ జిమ్ ప్రారంభం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

పట్టణంలో సురంగి రాజా క్రీడా మైదానంలో ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన కెప్టెన్ దక్కత సుమన్ రెడ్డి క్రీడాకారులకు కోసం వ్యాయామ పరికరాలు వితరణ చేశారు. దాదాపు రూ.3 లక్షలు విలువగల వ్యాయామ పరికరాలు ఓపెన్ జిమ్‌లో క్రీడా మైదానంలో ఏర్పాటు చేశారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా చిన్నారి క్రీడాకారిణి దట్టి నికిత సాయి చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం కెప్టెన్ సుమన్ రెడ్డికి క్రీడాకారులు, పట్టణ ప్రముఖులు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎం.హరి, నారాయణస్వామి, దాసరి రాజు, తమ్మయ్య, బి.వెంకట్రావు, లోహిదాస్ రెడ్డి, లక్ష్మణ, మురళి, నాగరాజు పాల్గొన్నారు

అవగాహన లేని డ్రైవింగ్ వద్దు

ప్రజాశక్తి- టెక్కలి

వాహనదారులు అవగాహన లేని డ్రైవింగ్ చేయొద్దని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ డి. సంజీవిరావు అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రోడ్డు మీద వాహనాలు నడిపిన వారు నిబంధనలు పాటించాలన్నారు. వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబురు గోవిందమ్మ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బేపల సతీష్‌కుమార్, అధ్యాపకులు ఎ.రామారావు, లూక్‌పాల్, కందిగోళ్ల, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్డినెన్స్‌ను రద్దు చేయాలి : వ్య.కా.స

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

భూసేకరణ చట్టంలో పట్టా భూములతో సమానంగా అసైన్డ్ భూములకు నష్ట పరిహారం ఇవ్వలేమని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ వెంటనే రద్దు చేసి, నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం సంఘం జిల్లా కార్యాలయంలో కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాపు సింహచలం మాట్లాడుతూ అభివృద్ధి అనే ముద్దు పేరుతో వివిధ ప్రాజెక్టులు, పరిశ్రమలు, నేషనల్ హైవేలు, విమానాశ్రయాల పేరుతో పేదలు, దళితులకు చెందిన అసైన్డ్ భూములను లాక్కుంటున్నారని, దీనివల్ల పేదలకు గత ప్రభుత్వాలు ప్రయోజనం కల్పించి పట్టాలిచ్చిన భూములను సైతం భూసేకరణ పేరుతో తీసుకుంటున్నారని విమర్శించారు. 2013 భూసేకరణ పునరావాస చట్టాన్ని నీరుగార్చి దళితుల భూములకు చట్టబద్ధంగా నష్టపరిహారం ఇవ్వకుండా కార్పొరేట్లకు కట్టపెట్టేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం పేదల చేతుల్లో ఉన్న భూములను కొల్లగొట్టి 2013 భూ సేకరణ చట్టాన్ని మార్చాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దళితులకు గిరిజనులకు పేదలకు అన్యాయం చేసే విధంగా ఈ ఆర్డినెన్స్ ను తెచ్చిందని దీని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి.ఈశ్వరమ్మ, కొల్లి ఎల్లయ్య, సురవరపు సింహచలం, పల్ల మహేష్, మంగమ్మ, శ్రీను, భవాని, రాజేశ్వరి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సింహాచలం

చలో టెక్కలిని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలో షిరిడీ సాయిబాబా మందిరం ఆవరణలో మండల ఆదివాసీ నాయకులు, ఉద్యోగులు శుక్రవారం సమావేశమయ్యారు. జిల్లాలో గత 15 రోజులుగా కవిటి మండలంలో ఒడ్డి ఒరియా కులానికి చెందిన వారు దీక్ష చేస్తున్నారని, వీరికి మద్దతుగా అధికార పార్టీ ఉండడం బాధాకరమన్నారు. జిల్లాలో బెంతుఒరియా తెగ లేదన్నారు. ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని బెంతుఒరియాలుగా చెలామణి అయి ఆదివాసీ రిజర్వేషన్ దోచుకోడానికి చుస్తూన్నారన్నారు. ఆదివాసీ తెగల్లో వేరే అగ్రకులాలు చేర్చరాదని 29న చలో టెక్కలి శాంతియుత ర్యాలీ కార్యక్రమం చేపట్టనున్నామని, ఆదివాసీలు పెద్దఎత్తున పాల్గుని ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసి సేన రాష్ట్ర కార్యదర్శి వరహాల కృష్ణారావు, మండల నాయకులు సవర రామారావు, జన్ని ధర్మారావు, అజారి రామారావు, యవ్వారం సుజాత, పలువురు నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న ఆదివాసీ నాయకులు

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

పలాస: వైసిపి ప్రభుత్వంలో చేస్తున్న అరాచకాలను ప్రజలకు వివరించాలని, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధి 23వ వార్డులో ఎల్లమ్మ వీధిలో పల్లెపల్లెకు తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో లొడగల కామేశ్వరరావు, గురుటి సూరినారాయణ, టంకాల రవి శంకర్ గుప్తా, గాలి కృష్ణారావు, బడ్డ నాగరాజు, శాసనపురి మురళీ కృష్ణ పాల్గొన్నారు. మండలం బంటు కొత్తూరు, కేసుపురం, పెద్ద నారాయణపురం గ్రామాల్లో పల్లెపల్లె తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, మండల అధ్యక్షుడు కుత్తుం లక్ష్మణ్ కుమార్, దువ్వాడ సంతోష్ నాయుడు, తమ్మినేని గంగారాం, దువ్వాడ హర్ష, పోలాకి పాపారావు, మామిడి కమలమ్మ, కొర్ల విష్ణు, బమ్మిడి నీలకంఠం పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని మందస మండల అధ్యక్షుడు భావన దుర్యోధన అన్నారు. మండలంలో భోగాపురం, సిరిపురం గ్రామ పంచాయతీల్లో శుక్రవారం పల్లెపల్లెకు తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. తమ్మినేని ధనుంజయ, రట్టి లింగరాజు, రుద్రయ్య, నవీన్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి


గోపాల్ (ఫైల్)

కంచిలి: మండలంలో మండపల్లి పంచాయతీ ఒరియా నారాయణపురం గ్రామానికి చెందిన జన్ని గోపాల్ (25) అనే యువకుడు శుక్ర వారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కంచిలి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు మేరకు గ్రామానికి చెందిన గోపాల్ ఇటీవల బీటెక్ పూర్తి చేసి ఉద్యోగ నిమిత్తం పలు ఇంటర్వ్యూలకు హాజరవుతూ, గ్రామంలో ఉంటున్నాడు. శుక్రవారం తన స్నేహితుడు దస్య చూడామణితో కలిసి ద్విచక్ర వాహనంపై కత్తివరం వైపు వెళ్తుండగా గ్రామ శివారులో వాహనం అదుపుతప్పి ఇద్దరు పక్కనే ఉన్న గోతిలో పడిపోయారు. ద్విచక్ర వాహనం నడుపుతున్న చూడామణికి స్వల్ప గాయాలు కాగా వెనక కూర్చున్న గోపాల్ తలకు రాయి తగిలి బలమైన గాయమైంది. దీంతో సంఘటన స్థలంలోనే గోపాల్ మృతి చెందాడు. గ్రామ సమీపంలోని పీచు ఫ్యాక్టరీ మలుపు వద్ద వాహనాన్ని అదుపు చేయలేక ప్రమాదానికి గురైనట్లు స్థానికలు చెబుతున్నారు. మృతుడికి తల్లి మోహినితో పాటు సోదరుడు ఉన్నారు. తండ్రి నీలాంబర్ చిన్నప్పుడే మృతిచెందాడు సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాలరాజు తెలిపారు.

యువకుడు ఆత్మహత్య

పలాస: స్థానిక సూదికొండకాలనీకి చెందిన మార్పు వెంకటరమణ (24) అనే వ్యక్తి తన ఇంటిలో ఉరి వేసుకొని శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తల్లిదండ్రులు కూలీపనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. మృతుడు ప్రైవేటు కారు డ్రైవరుగా పని చేసున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సిఉంది. సంఘటన స్థలానికి కాశీబుగ్గ సిఐ వివేకానంద వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పశువుల తరలింపుపై కేసు నమోదు

కోటబొమ్మాళి: మండలంలో జాతీయ రహదారి జర్జంగి గ్రామ సమీపంలో శుక్రవారం వేకువజామున కవిటి మండలం గొర్లపాడు సంతనుంచి తూర్పు గోదావరి జిల్లా మండపేటకు బొలోరో వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న ఆరు గేదెలను పట్టుకొని డ్రైవర్ మిరియాల వెంకటరమణ, వ్యాన్ యజమాని బూరి లింగయ్యలపై కేసు నమోదు చేశామని ఎస్ఐ షేక్ మహ్మద్‌అలీ తెలిపారు. గేదెలను పట్టుకొని కొత్తవలస గోశాలకు తరలించామని తెలిపారు.

మద్యం సీసాలు పట్టివేత

కొత్తూరు: ఒడిషా రాష్ట్రం కాశీనగర్‌కు చెందిన కింజరాపు సింహచలం శుక్రవారం 13 మద్యం బాటిళ్లు పట్టుకొని ఆంధ్రకు తరలిస్తుండగా సమాచారం తెలుసు కున్న ఎస్ఐ ఎం.అహమ్మద్దు కౌసల్యాపురం వద్ద పట్టుకున్నారు. బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సరుబుజ్జిలి: మండలం చిగురువలస గ్రామానికి చెందిన నేతింటి భాస్కరరావు 36 మద్యం సీసాలతో పట్టుబడినట్లు ఎస్ఐబి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.రాజారావు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ అనంతరం స్టేషన్ బెయిల్‌పై విడుదల చేసినట్లు తెలిపారు.

సిఐగా దివాకర్ బాధ్యతల స్వీకరణ

ఆమదాలవలస: సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా జి.దివాకర్ వాయునందన్ యాదవ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే తన ప్రథమ కర్తవ్యమని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ప్రస్తుతం ఇక్కడ సిఐగా పనిచేస్తున్న పి. పైడయ్య టెక్కలి అర్బన్ సిఐగా బదిలీపై వెళ్లారు.

గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి- నందిగాం

పేరాడ సన్యాసిరావు, సత్యమమ్మ స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో హర్షబడ పంచాయతీలో పెద్ద గురువులు, చిన్నగురువులు, సవరలింగుపురం, మలయా లింగుపురం, ముకుందాపురం గిరిజన గ్రామాల్లోని 500 కుటుంబాలకు వైసిపి జిల్లా పార్లమెంట్ అభ్యర్థి పేరాడ తిలక్ దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి నడుపూరు శ్రీరామమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు తమిరె పాల్గుణరావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు, వైస్ ఎంపిపి రేగళ కూర్మారావు, సువ్వారి వసంత్, ఎంపిటిసి ఆంబోడి విష్ణు పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

మెడికల్ రిప్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటివ్స్ యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం జరిగింది. ఈసందర్భంగా నిర్వహించిన జిల్లా వార్షిక సర్వసభ్య సమావేశంలో యూనియన్ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు యుఎస్ రవికుమార్, ఎస్‌డబ్ల్యుసి డి.వాసుదేవరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ వార్షిక సర్వసభ్య సమావేశంలో మందుల మార్కెటింగ్ పరిశ్రమలో జరుగుతున్న మార్పులు, వాటిలో ఉద్యోగులుగా ఉన్న మెడికల్ రిప్రజెంటివ్స్ ఉద్యోగభద్రతపై చర్చించారు. అనంతరం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా డివిటి రాజు, కార్యదర్శిగా నరవ మహేశ్వరరావు, కోశాధికారిగా సిహెచ్ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులుగా వై.శ్రీవాసరావు, ఎల్. శ్రీకాంత్, ఉప కార్యదర్శులుగా బి.వెంకట్రావు, ఎం.శంకరరావు ఎన్నికయ్యారు.

అంబేద్కర్ విగ్రహానికి యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి -సీతంపేట

ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను ఖండిస్తూ మండల యుటిఎఫ్ శాఖ అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.కృష్ణారావు మాట్లాడుతూ వారం రోజుల్లో ఒపిఎస్ అమలు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఇంతవరకు అమలు చేయలేదన్నారు. పాఠశాలకు సంబంధించిన అనేక రకాలైన యాప్‌ల వల్ల ఉపాధ్యాయుల సమయం వృథా కావడమే కాకుండా ఉపాధ్యాయులకు పనిభారం ఎక్కువవుతుందన్నారు. కావున యాప్‌లను రద్దు చేయాలని, పిఆర్‌సి అమలు జాప్యం అవుతున్నందున 30శాతంతో ఐఆర్ ప్రకటించాలని అలాగే ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రతిజ్ఞ చేశారు.. వినతిని అందజేసిన వారిలో మండల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బిడ్డిక పకీరు, ఎ.రామారావు, జిల్లా కౌన్సిలర్లు పాలక కృష్ణారావు, కొండగొర్రె సింహాచలం, కోశాధికారి ఎస్.గణేష్ బహు భాషా ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.డోంబు.తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ విజేతలకు సన్మానం

ప్రజాశక్తి - కురుపాం

ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీల్లో విజేతగా నిలిచిన మండలంలో మొండెంఖల్‌కు చెందిన టీమ్‌ను సర్పంచ్ ఐ.గౌరీశంకర్, ఎంపిటిసి సభ్యులు జి. విద్యారాణి, పంచాయతీ కార్యదర్శి ఎ.వెంకటనాయుడు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నియోజవర్గ స్థాయిలోనే కాకుండా జిల్లా జోనల్ రాష్ట్ర స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఐ.రామకృష్ణ, రేవు సత్తిబాబు గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

వైసిపిని ప్రజలు నమ్మరు



మాట్లాడుతున్న చంద్రమోహన్

ప్రజాశక్తి- టెక్కలి

వైసిపిని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు నమ్మే స్థితిలో లేరని జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ అన్నారు. శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అన్ని వర్గాల్లో వైసిపి పట్ల వ్యతిరేకత ఏర్పడిందన్నారు. వ్యవస్థల్ని సమూలంగా మార్చి ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారన్నారు. విద్య, వైద్యరంగాలు నిర్వీర్యం చెందాయన్నారు. జాబ్ క్యాలండర్ పేరుతో నిరుద్యోగులను వచించారన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో మెగా డిఎస్‌సి అని చేస్తున్న ప్రచారం ఎవ్వరిని నమ్మించడానికని చంద్రమోహన్ ప్రశ్నించారు. సమావేశంలో టెక్కలి, ఆమదాలవలస, నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు కణితి కిరణ్, పేడాడ రామ్మోహనరావు, పొగిరి సురేష్, గర్బాన సత్తిబాబు, గవరయ్య, స్వామి, అనిల్, చిరంజీవి, భాస్కర్, మౌళీ పాల్గొన్నారు.

'వచ్చేది టిడిపి, జనసేన ప్రభుత్వమే'

ప్రజాశక్తి- రణస్థలం

టిడిపి, జనసేన పార్టీల నేతృత్వంలో ఎపిలో త్వరలో ప్రభుత్వం ఏర్పాటు కానుందని, నియోజకవర్గంలో టిడిపి, జనసేన బలపర్చిన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించి కానుకగా ఇవ్వనున్నామని పొందూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసికట్టుగా పనిచేసి టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని కోరారు.


మాట్లాడుతున్న అప్పలనాయుడు

తహశీల్దార్‌పై జెడ్‌పిటిసి అసహనం

సరుబుజ్జిలి: మండలంలో శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకలకు ఆహ్వానించకపోవడంపై జెడ్‌పిటిసి సురవరపు నాగేశ్వరరావు తహశీల్దార్‌పై అసహనం వ్యక్తం చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు తహసిల్దార్ వి. లక్ష్మీనారాయణ జెడ్‌పిటిసి, ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లకు కనీసం ఆహ్వానం పంపకపోవడం పట్ల జెడ్‌పిటిసి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గణతంత్ర వేడుకలకు హాజరైన జెడ్‌పిటిసి నాగేశ్వరరావును తహశీల్దార్ కార్యాలయ వేడుకలకు రావాలంటూ విఆర్‌ఎ రంజిత్ వచ్చి పిలిచారు. దీంతో జెడ్‌పిటిసి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి జెడ్‌పిటిసి, ఎంపిపిలకు గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరుకావాలని ఆహ్వానాలు పంపారని, మండల తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు మండల ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు పంపడంలో నిర్లక్ష్యం వహించిన తీరు మంచి పద్ధతి కాదంటూ తహశీల్దార్ కార్యాలయానికి వెళ్ళకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇదే విషయం ఎంపిపి కిల్లి రమాదేవి భర్త మండల ప్రత్యేక ఆహ్వానితుడు కెవి.జి.సత్యనారాయణ వద్ద ప్రస్తావించగా మండల తహశీల్దారు వి. లక్ష్మీనారాయణ పనితీరు విషయంలో మండల ప్రజా ప్రతినిధులతో పాటు స్పీకర్ తమ్మినేని సీతారాం, జిల్లా అధికారులు పలుమార్లు హెచ్చరించి నప్పటికీ ఆయన పనితీరులో మార్పు కనబడడం లేదన్నారు. ఎంపిపి, జెడ్‌పిటిసిలకు గణతంత్ర దినోత్సవ వేడుకలకు తహశీల్దార్ కార్యాలయం మరవటం శోచనీయమని అసహనం వ్యక్తం చేశారు.

ఓటమి భయంతో జగన్‌కు వణుకు

టిడిపి జిల్లా అధ్యక్షులు రవికుమార్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే దిగిపోవడానికి ఎంతమాత్రం ఆలోచించనని జగన్ చెప్పడం వెనక ఏ ఆంతర్యం దాగి ఉందో ప్రజలు ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ వ్యాఖ్యానించారు. శుక్రవారం నగరంలో టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఓడిపోతారనే భయంతో దిగిపోతా అనడం లేదని, అస్తవ్యస్థమైన పాలనపై ప్రజల్లో వస్తున్న తిరుగుబాటును ఊహించి తప్పుకుంటున్నాడన్నారు. ఐదేళ్లుగా ప్రజలను, ప్రజా వనరులను దోచుకుని దాదాపు రూ.4 లక్షల కోట్లు దాచుకున్న జగన్ ఆ డబ్బు మొత్తాన్ని సర్దుకోవడానికి, ఎక్కడికక్కడ సెటిల్ చేసుకోవడానికి సెలవు తీసుకుంటున్నాడన్నారు. ఇప్పటికే దాదాపు రూ.10 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారని, జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేకుండా చేశారన్నారు. పెట్టుబడి పెట్టేందుకు వచ్చిన వారిపై బెదిరింపులకు దిగి రాకుండా చేశారన్నారు. ఈ స్థితిలో రాష్ట్రాన్ని నడపడం ఎలాగో చేతకాదని భావించి తప్పుకుంటానని మాట్లాడుతున్నారన్నారు. గతంలో ఒక్క చాన్స్ అని నమ్మించిన జగన్ ఈసారి దిగిపోతానని ప్రజలను బెదిరిస్తురన్నారు. రాష్ట్ర ప్రజలు సాగనంపడానికి సిద్దంగా ఉన్నారని ముందే తెలుసుకుని వైరాగ్యంతో వైసిపి నాయకులు మాట్లాడుతున్నారన్నారు.


కూన రవికుమార్

నాయిబ్రాహ్మణ సంఘం కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- కురుపాం

నాయి బ్రాహ్మణుల హక్కుల రక్షణ సాధన కోసం నాయి బ్రాహ్మణులంతా ఐక్యమవాలని ఆ సంఘ జిల్లా అధ్యక్షులు చీపురుపల్లి గౌరేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక ధూళికేశ్వర ఆలయ ప్రాంగణంలో నాయీ బ్రాహ్మణ సంఘం క్యాలెండరు ఆవిష్కరణలో ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల రక్షణకు నాయీ బ్రాహ్మణులను చైతన్య పరుస్తూ, సమస్యల పరిష్కారానికి సంఘం నిత్యం కృషి చేస్తుందన్నారు. కావున ప్రతి నాయీ బ్రాహ్మణ కుటుంబం ఐక్యతతో ఉండాలన్నారు. కార్యక్రమం నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు అట్టాడ లక్షణరావు, ఎం.గణపతి, ఎ.చిన్నారావు, చీపురుపల్లి తిరుపతిరావు, ఇ. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చిరంజీవికి అవార్డుపై హర్షం

టెక్కలి: సినీనటుడు చిరంజీవికి పద్మవిభూషణ్ అవార్డు రావడంపై టెక్కలి పట్టణ సుదర్శన థియేటర్ మేనేజర్ సత్తారు వెంకటరరమణ హర్షం వ్యక్తం చేశారు. చిరంజీవి వంటి నటుడుకు సరైన గుర్తింపు లభించడం ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా థియేటర్‌లో సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. మేనేజర్ బాలు, బమ్మిడి గురివి నాయుడు, రామకృష్ణ, వెంకటేష్, ఉపేంద్ర, మహపాత్రో పాల్గొన్నారు.


యాంప్లిఫైర్‌ను అందజేస్తున్న రవికుమార్

యాంప్లిఫైర్ వితరణ

ప్రజాశక్తి- నౌపడ

నౌపడ పంచాయతీ సీతానగరం గ్రామానికి చెందిన వైస్ సర్పంచ్ వాడరేవు రవికుమార్, సోదరులు వెంకటేష్ కలిసి తన తండ్రి రామయ్య జ్ఞాపకార్థంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.20వేల విలువైన మైక్ యాంప్లిఫైర్‌ను శుక్రవారం వితరణగా ఇచ్చారు. స్థానిక సర్పంచ్ పిలక బృందాదేవి చేతులమీదుగా దీనిని అందజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ రవి కుమార్ రెడ్డి, ఎంపిటిసి బత్సల సుధాకర్, కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరావు ఉన్నారు.

తిలక్‌ను గెలిపించాలి

ప్రజాశక్తి- పలాస

రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో సహకరించాలని వైసిపి జిల్లా పార్లమెంట్ అభ్యర్థి పేరాడ తిలక్ కోరారు. మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు స్వగృహంలో శుక్రవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. తాను పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముందుగా గిరిబాబుకు సన్మానం చేశారు. ఆయనతో పాటు ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన ఆడుదాం ఆంధ్ర పోటీలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలతో గ్రామీణ స్థాయిలో క్రీడాకారులల్లో నైపుణ్యం వెలుగులోకి తెచ్చేందుకు దోహదపడుతుందని జెడ్‌పి చైర్‌పర్సన్ పీరియ విజయ అన్నారు. స్థానిక సురంగి క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలు ముగింపు వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. వివిధ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు శుక్రవారం జరిగిన ముగింపు వేడుకలో బహుమతులు అందజేశారు. కాబడ్డీ పోటీలో ప్రథమ స్థానం సోంపేట, ద్వితీయ స్థానంలో ఇచ్ఛాపురం, తృతీయ స్థానం కంచిలి, ఖోఖోలో ప్రథమ స్థానం ఇచ్ఛాపురం, సోంపేట, కవిటి ద్వితీయ, తృతీయ స్థానాలు విజయం సాధించారు. అదేవిధంగా బ్యాట్ మెయింటైన్‌లో కవిటి, ఇచ్ఛాపురం, సోంపేట విజయం సాధించింది. వాలీబాల్ పోటీలో సోంపేట, కంచిలి, ఇచ్ఛాపురం, క్రికెట్ టోర్నమెంట్‌లో కవిటి, ఇచ్ఛాపురం, సోంపేట జట్లు విజేతలుగా నిలిచింది. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ లోకేశ్వర రెడ్డి, ఎంపిపి బోర పుష్ప, జెడ్‌పిటిసి ఉప్పాడ నారాయణమ్మ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ భారతి దివ్య, లాభాల స్వర్ణ మణి, జెసిఎస్ కన్వీనర్ పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందిస్తున్న విజయ